మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 182
పేజీలు : 3

మంగళవారం 27 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## ప్రపంచాన్ని సంపన్నంగా మారుస్తుంది

- యూరోపియన్ అధ్యక్షురాలు ఉర్సులా

**టీ మీడియా, జనవరి 26, న్యూఢిల్లీ :**
సోమవారం ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు యూరోపియన్ కమిషన్? అధ్యక్షురాలు ఉర్సులా వాన్? డెర్? లేయన్? హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విజయవంతమైన భారతదేశం ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని అన్నారు. రేపు భారత్?లో ఇయు శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె నేడు రిపబ్లిక్? డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఉర్సులా వాన్? డెర్? లేయన్?తోపాటు యూరోపియన్? కౌన్సిల్? అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా అతిథులుగా హాజరయ్యారు.

# పెరుగుతున్న మహిళా భాగస్వామ్యం

## ఐద్వా 14వ జాతీయ మహాసభ

- ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తుంది వారే..
- రిసెప్షన్ కమిటీ చైర్పర్సన్ శాంతాసిన్హా



**టీ మీడియా, జనవరి 26,హైదరాబాద్ బ్యూరో :**
దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్నదని, పోలింగ్ కేంద్రాల్లో వారి ఓటింగ్ శాతమే అధికంగా ఉంటోందని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, ఐద్వా రిసెప్షన్ కమిటీ చైర్పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేయకుంటే ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నది కూడా మహిళలేనని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా మహిళల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి ఇది నిదర్శనమన్నారు. ఐద్వా 14వ అఖిల భారత మహాసభలో ఆమె స్వాగతోపన్యాసం చేశారు. మహిళా చైతన్యం మరింత విస్తరించాల్సి ఉందని, పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, మంత్రాల రాములమ్మ, సుగుణమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళల పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దళిత మహిళలు పురుషులతో కలిసి పోరాడారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు తమ ఇళ్లలోనే హింస, నిర్బంధాలను ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ ప్రతిఘటనే మహిళా వర్గపోరాట ఉద్యమాన్ని నిర్మించిందన్నారు. దేశవ్యాప్తంగా అనేకమంది మహిళలు మిల్లులు, పొలాలు, అసంఘటిత రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, వారికి అండగా ఐద్వా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరులోని మహిళా మిల్లు కార్మికులు పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా దృఢంగా నిలిచారని, కోల్కత్తాలో జ్యూట్ కార్మికులు సామూహిక తొలగింపులను ప్రతిఘటించారని, ముంబైలోని ధన్రాజ్ కాటన్ మిల్లులోని మహిళా కార్మికులు లేఆఫ్ కు వ్యతిరేకంగా పోరాడాలని, లారీఛార్జి నుంచి కూడా ఎదుర్కొన్నారని వివరించారు. పోరాటాలన్నీ మహిళాశక్తికి స్ఫూర్తివంతమైవన్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారని.
వారే నిర్ణయాత్మక శక్తిగా మారుతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రమాదాన్ని గమనించే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో మహిళల ఓట్లను తొలగించే చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం లింగభేదం లేకుండా చట్టం ముందు అందరూ సమానమేనని, కానీ ఉపాధిలో, సమాన పనికి సమాన వేతనంలో భేదాలున్నాయని తెలిపారు. మహిళలకు ప్రసూతి ఉపశమనం, రాజకీయ ప్రాతినిధ్యం, గౌరవం వంటివి అవిశ్రాంత పోరాట ఫలితంగా వచ్చాయని గుర్తు చేశారు. మహిళల పోరాటాల ఫలితంగానే వరకట్నం, గృహహింస, లైంగిక హింసకు వ్యతిరేకంగా చట్టాలు సాధించుకోగలిగామన్నారు. మహిళా సాధికారతలో ప్రధానంగా పనిచేసే హక్కు, విద్యా హక్కు, ఆరోగ్య హక్కు విషయంలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని వివరించారు. కులం, లింగం, తరగతి వంటి విభజన ద్వారా అత్యంత అవమానకరమైన, ఆసురక్షిత పనులకు మహిళలను పరిమితం చేస్తున్నారని, దీన్ని వ్యతిరేకించాలని కోరారు. దేశవ్యాప్తంగా అశా వర్కర్లు, అంగన్వాడీలు చేస్తోన్న పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. అనేక రాష్ట్రాల్లో 8వ తరగతి తర్వాత పెద్ద సంఖ్యలో బాలికలు చదువు మానేస్తున్నారని, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు లేకపోవడం, రక్షణలేదని ప్రయాణం వంటి కారణాలు శ్రామిక తరగతి కుటుంబాలకు విద్యను దూరం చేస్తున్నాయని, ఫలితంగా బాల్య వివాహాలు పెరుగుతున్నాయని వివరించారు. దళిత, ఆదివాసీ బాలికలు ఈ ముప్పును తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు ప్రభుత్వాలవేనని స్పష్టం చేశారు. దీనికోసం పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు, పని స్థలం నుంచి వీధి వరకు సమిష్టి పోరాటాలకు 'ఐద్వా' మహాసభరూపకల్పన చేయాలని అభిలాషించారు.

**పాత కాలపు ఆలోచనలు మారాలి**

ఐద్వా అఖిల భారత మహాసభలో పలువురు సౌహార్ద్ర సందేశాలు ఇచ్చారు. ఆలిండియా మహిళా సాంస్కృతిక సంఘటన్ అధ్యక్షులు శోభ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా ఆడపిల్లను పుట్టనివ్వని దుస్థితిని చూస్తున్నామన్నారు. మహిళల పట్ల సమాజ దృక్పథం ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉందన్నారు.. భూస్వామ్య విలువలే అనుసరించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కరువయ్యాయన్నారు. పెట్టుబడిదారీ విధానం వల్ల పేదరికం, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాత కాలపు ఆలోచనలను విడనాడి భూస్వామ్య, పెట్టుబడిదారీ భావజాలాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు.



**సమానత్వ భావనకు పెనుముప్పు**

సమాజంలోని సమానత్వ భావనకు పెను ముప్పు పొంచి ఉందని ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగమణి అన్నారు. మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న పురోగతిని, కష్టార్జితాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. ఆశారాం బాపు, కుల్దీప్ సింగ్ వంటి లైంగిక దాడి నిందితులను విడుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. రాజకీయాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం అనేది అందని ద్రాక్షలాగే ఉందన్నారు. తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డికి సన్మానం ఐద్వా అఖిల భారత మహాసభ వేదికపై తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డిని నాయకులు సన్మానించారు. ఆమె మరింత రాణించాలని ఆకాంక్షించారు.






## ఢిల్లీలో రిపబ్లిక్ డే..

### జెండా ఎగురవేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**టీ మీడియా, జనవరి 26,ఢిల్లీ:**
దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి."వందేమాతరానికి 150 ఏళ్లు" ప్రధాన ఇతివృత్తంతో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్?లో వేడుకలు ప్రారంభం కాగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భద్రతాబలగాల గౌరవవందనం స్వీకరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం పరేడ్ ప్రారంభమైంది. 6050 మంది సైనికులతో ఈ పరేడ్ నిర్వహించారు. ఇందులో 17 రాష్ట్రాలు, 13 కేంద్ర ప్రభుత్వ శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అశోక చక్ర ప్రదానం చేశారు.గణతంత్ర వేడుకలకు ఐరోపా మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్?డెర్ లేయెన్ హాజరయ్యారు. రిపబ్లిక్ డే వేడుకలకు ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ఐదంచెల భద్రతను ఏర్పాటు చేశారు. 30 వేల మంది పోలీసులు, కేంద్ర బలగాలతో భద్రత కల్పించారు. కర్తవ్యపథ్ సమీపంలో 6 కంట్రోల్ రూమ్?ను ఏర్పాటు చేశారు.

## జాతీయ జెండావిష్కరణలో అపశృతి

- మంత్రి వాకిటి శ్రీహరికి తప్పిన ప్రమాదం



**టి మీడియా, జనవరి 26,మక్తల్, జనవరి 26 :**
గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లాలో అపశృతి చోటు చేసుకుంది. మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాఆవిష్కరిస్తుండగా జెండాకు అమర్చిన కర్ర విరిగిపడటంతో ఒకరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉదయం 9:30 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తహసీల్దార్ సతీష్ కుమార్ ఆవిష్కరించారు.ఈ క్రమంలో జాతీయ జెండాకు అమర్చిన కర్ర విరిగి కింద పడడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాగేందర్ అనే వ్యక్తి కాలు పై పడి గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి వాకిటి శ్రీహరికి తృటిలో ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరావతిలో తొలి రిపబ్లిక్ డే వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్
- స్వాగతం పలికిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్



**టి మీడియా, జనవరి 26,అమరావతి :**
రాజధాని అమరావతి వేదికగా ప్రభుత్వం తొలిసారిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించింది. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. సభా ప్రాంగణం వద్ద గవర్నర్ అబ్దుల్? నజీర్?కు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్?లు స్వాగతం పలికారు. గవర్నర్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. పెరేడ్?లో పాల్గొన్న 11దళాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర ప్రగతిని చాటేలా 22శకటాలను ప్రదర్శించారు. వివిధ దళాల మార్చ్?ఫాస్ట్? ఆకట్టుకుంది. గణతంత్ర వేడుకలు తిలకించేందుకు రాజధాని రైతులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు.సవాళ్లను ఎదుర్కొంటూ ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, విశ్వాసాన్ని తిరిగి నిర్మించడానికి కృషి చేస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. నేటి వేడుక చరిత్రాత్మకమన్న ఆయన తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయజెండా ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రం స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆగిపోవడంతో ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. పాలనలో కొనసాగింపుల లేమి పెట్టుబడిదారుల నమ్మకాన్ని తగ్గించి ఆర్థిక స్థిరత్వాన్ని బలహీనపరిచిందని వ్యాఖ్యానించారు.

## రిపబ్లిక్ డేలో ఆకట్టుకున్న 30 శకటాలు

3లో..




## రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

- గణతంత్ర వేడుక ల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క



**టి మీడియా, జనవరి 26, హైదరాబాద్ బ్యూరో:**
మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ ముందుకు సాగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్? వర్మ పేర్కొన్నారు. రైజింగ్ తెలంగాణ-2047 సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్?లోని పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అమర జవాన్లకు గవర్నర్?, సైనికాధికారులు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల దృష్ట్యా పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**గ్లోబల్ స్కిల్‌హబ్‌గా తెలంగాణ**

ఈ సందర్భంగా ప్రసంగించిన గవర్నర్, ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ డాక్యుమెంట్?ను ఆవిష్కరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్? ఇమేజ్?ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉందన్న ఆయన, రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా విభజించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్? హబ్?గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు తెలంగాణ సర్కారు కృషి చేస్తుందన్నారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చామని, ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు 62 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని వివరించారు.భూ వివాదాలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం తెచ్చినట్లుగా గవర్నర్ వివరించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ధాన్యానికి బోనస్?గా రైతులకు రూ.1,780 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. సన్నవడ్లపై క్వింటాల్?కు రూ.500 చొప్పున బోనస్?ను చెల్లిస్తున్నామన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. గతేడాది నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గిన్నిస్? బుక్?లో చోటు దక్కిందని పేర్కొన్నారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న గవర్నర్, మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించామన్నారు.

**విద్య, వైద్యం ప్రాధాన్యతలుగా**

ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని జిష్ణుదేవ్? వర్మ తెలిపారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నారని చెప్పారు. రేషన్?కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. 27 ఎకరాల్లో రూ.2 వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్న ఆయన, విద్య, వైద్యాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతలుగా తీసుకుందని జిష్ణుదేవ్? వర్మ తెలిపారు. విద్యార్థులకు సమాన అవకాశాల కోసమే ఇంటిగ్రేటెడ్? స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు.

మహిళలు ఇప్పటికే రూ.200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గవర్నర్ తెలిపారు. మహిళలను పెట్రోల్?బంక్?లు, ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశామన్నారు. బ్యాంక్? రుణాల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు కార్యాచరణ చేపట్టామని వెల్లడించారు.

**హ్యామ్ విధానంలో రోడ్ల అభివృద్ధి**

7,450 కి.మీ పంచాయతీ రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేయనుందని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. తొలిదశలో రోడ్ల కోసం రూ. కోసం రూ.11,399 కోట్లు కేటాయించామన్నారు. హ్యామ్? విధానంలో 12 వేల కి.మీ. రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లుగా వెల్లడించారు. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లుగా వివరించారు. హిల్ట్? పాలసీ ద్వారా కాలుష్య పరిశ్రమలను సిటీ వెలుపలకు తరలించనున్నట్లుగా తెలిపారు. చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. 27 ఎకరాల్లో రూ.2 వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నట్లుగా గవర్నర్ వివరించారు.

## చప్పుడు కాకుండా వెళ్లి..

- చక్కగా పని ముగించుకొచ్చారు..

:



**టీ మీడియా, జనవరి 26,ఢిల్లీ:**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కేంద్రం ప్రకటించిన 'శౌర్యచక్ర' పురస్కారాలతో భారత సైన్యం నిర్వహించిన ఒక కోవర్ట్ ఆపరేషన్ వెలుగులోకి వచ్చింది. నిజానికి ఈ రహస్య ఆపరేషన్ ఎప్పుడు జరిగింది, ఎక్కడ జరిగిందనే విషయాలను బహిర్గతం చేయడం చాలా అరుదు. తాజాగా కేంద్రం ప్రకటించిన 'శౌర్యచక్ర' పురస్కార ప్రకటనతో ఈ రహస్య ఆపరేషన్ వివరాలు వెల్లడయ్యాయి. ఇంతకీ ఈ సీక్రెట్ ఆపరేషన్ ఎక్కడ జరిగింది, ఎప్పుడు జరిగింది అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఇండియాకు మయన్మార్?తో దాదాపు 1600 కిలోమీటర్ల మేర సరిహద్దు ఉంది. ఈ సరిహద్దు ప్రాంతం నుంచి గత కొన్నేళ్లుగా ఉల్ఫా(ఐ) అస్సాంకు ప్రత్యేక ప్రతిపత్తిని డిమాండ్? చేస్తూ

మిగతా 3లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు, అధికారులు

**టి మీడియా, జనవరి 26, హైదరాబాద్ బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ రక్షణ సామర్థ్యాన్ని చాటిచెప్పే విధంగా వేడుకలను నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ, జాతీయగీతాలాపన తర్వాత రాష్ట్రగీత ఆలాపన చేశారు. అనంతరం ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని, సంవిధానంకు అనుగుణంగా నడుచుకోవాలని పలువురు వక్తలు సూచించారు. పలు జిల్లాల్లో గణతంత్ర వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. రిపబ్లిక్? డే సందర్భంగా పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఆయా జిల్లాల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు కలెక్టర్లు ప్రశంసాపత్రాలను అందజేశారు.



**హైదరాబాద్ కలెక్టరేట్లో**

గణతంత్ర దినోత్సవ వేడుకలు లక్డీకపూల్?లోని హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ హరిచందన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. నాంపల్లిలోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో కమిషన్ ఛైర్మన్ షామీమ్ అక్తర్ సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ప్రధాన కార్యాలయంలో ఏసీబీ డైరెక్టర్? తరుణ్? జోషి జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్రమశిక్షణతో కూడిన సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.హిమాయత్?నగర్ మేల్కొటి పార్కులో ఎమ్మెల్యే దానం నగేందర్? జాతీయ పథకాన్ని ఆవిష్కరించి, స్థానికులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను, ప్రాణత్యాగాలను దానం కొనియాడారు. బోయిన్?పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి మల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యువత నైపుణ్యాల్ని పెంచుకొని అమెరికా, చైనాలను అధిగమించి ప్రపంచంలో గొప్ప శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు.

**జయశంకర్, ఖమ్మం జిల్లాల్లో**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్?లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఖమ్మంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండాలు ఎగురవేసి వందనం చేశారు. ఖమ్మం జిల్లా పరిషత్? కార్యాలయంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా జాతీయ జెండాకు వందనం చేశారు. గ్రామాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు.


**నిర్మల్? జిల్లాలో**

నిర్మల్ జిల్లా ఖానాపూర్?లో మార్తాన్ సభ్యులు తిరంగ జెండాలతో 5 కిలోమీటర్ల పరుగు(5కే రన్) నిర్వహించారు. భారత్ మాతాకీ జై, అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ నినాదాలు చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ అంబర్ కిషోర్ ఝా ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాలోని పలు పాఠశాలల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

**నారాయణపేట జిల్లాలో**

నారాయణపేట జిల్లా మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో కలెక్టర్ బీఎం సంతోశ్?, జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. నారాయణపేట జిల్లా చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందిందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్? విజేంద్ర బోయి ఆవిష్కరించారు. తెలంగాణ విజన్- 2047లో భాగంగా మహబూబ్?నగర్ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నిలపేందుకు అధికారులంతా సహకరించాలని కోరారు. జిల్లా ప్రగతి గురించి మాట్లాడారు.





G.O. Rt.No.103 Dated:24.01.2026.
Read the following:-

1. G.O. Ms. No. 252, G.A(I&PR) Dept., dt. 22.12.2025.
2. From the Special Commissioner, Information & Public Relations Department., Lr.No.6677/MR/2026 dt.24.01.2026

*****

ORDER:

The following amendments shall be issued to G.O.Ms.No.252 G.A. (I&PR) Dept., dt.22.12.2025.

AMENDMENTS

1. In Rule 4 under clause (M), the following shall be added, namely: "(M) Media Managements shall earmark a minimum of thirty-three percent (33%) Women for Desk Journalists, which is mandatory. Priority shall also be given to women journalists under accreditation quota."
2. in the Rules, wherever the expression "Media Card" appears, it shall be read as "Accreditation Card".
3. In the Annexure Schedule -A in the Sl.No.1 under the Print Media category, publications having circulation above 2.5 lakh shall be given one additional accreditation card for the Mandal having a population above 1.50 lakh.
4. In the Annexure, Schedule-A in the Sl.No.1 under the Print Media category: the following shall be added. Publications having circulation above 2.5 lakh shall be given one additional accreditation card in each categories of Sports, Culture, and Films "at State Level".
5. In the Annexure, Schedule-A in the Sl.No.2, the following shall be added "Publications having circulation from 75,001 to 2.5 lakh shall be given one additional accreditation card either in Sports / Culture / Filmscategories, "at the state level"
6. In Rule 3, sub-rule (2), clause (d)(a), the expression "Urdu big newspaper" shall be read as "Urdu Daily Newspaper".
7. In Rule 3, sub-rule (2), clause (d), after category (g), in the constitution of the State Media Accreditation Committee (SMAC), the following categories shall be added, namely:

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ నిబంధనల్లో మార్పులు

- మహిళలకు 33% రిజర్వేషన్:
- తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ నిబంధనల్లో కొన్ని మార్పులు


**టి మీడియా, జనవరి 26, హైదరాబాద్ బ్యూరో:**

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా "తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ -- 2025?కు పలు సవరణలు చేస్తూ ప్రభుత్వం జి.ఓ. ఆర్.టి. నెం. 103ను విడుదల చేసింది. జనవరి 24, 2026న స్పెషల్ సెక్రటరీ సిహెచ్. ప్రియాంక జారీ చేసిన ఈ ఉత్తర్వుల ద్వారా జర్నలిజం రంగంలో మహిళలకు ప్రాధాన్యత పెరగడంతో పాటు, క్షేత్రస్థాయి జర్నలిస్టులకు లబ్ధి చేకూరనుంది.ఈ కొత్త నిబంధనల్లో అత్యంత కీలకమైన అంశం మహిళా రిజర్వేషన్. ఇకపై మీడియా యాజమాన్యాలు డెస్క్ జర్నలిస్టుల నియామకంలో 33% సీట్లను తప్పనిసరిగా మహిళలకు కేటాయించాల్సి ఉంటుంది. అక్రిడిటేషన్ కార్డుల మంజూరులోనూ మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంకా మండల స్థాయిలో పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 1.50 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మండలాల్లో, 2.5 లక్షల కంటే ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు అదనంగా ఒక అక్రిడిటేషన్ కార్డ్ మంజూరు చేయనున్నారు.పెద్ద, మధ్యస్థ పత్రికల కోసం ప్రత్యేక విభాగాల్లో కార్డులను ప్రభుత్వం పెంచింది. పెద్ద పత్రికలు (2.5 లక్షలకు పైగా సర్క్యులేషన్) స్పోర్ట్స్, కల్చర్, మరియు ఫిలిం విభాగాల్లో ఒక్కొక్కదానికి ఒక అదనపు కార్డు ఇస్తారు. ఇక మధ్యస్థ పత్రికలు (75,001 -- 2.5 లక్షలు సర్క్యులేషన్)కు స్పోర్ట్స్, కల్చర్ లేదా ఫిలిం విభాగాలలో ఏదో ఒక దానికి అదనంగా ఒక కార్డు మంజూరు చేస్తారు. అలాగే రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ )ని మరింత బలోపేతం చేస్తూ కొత్త సభ్యులను చేర్చారు. ఇందులో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధితో పాటు, పెద్ద దినపత్రికల నుండి ఒక డెస్క్ జర్నలిస్ట్ ప్రతినిధికి చోటు కల్పించారుఇప్పటి వరకు ఉన్న "మీడియా కార్డ్" అనే పదాన్ని ఇకపై అధికారికంగా "అక్రిడిటేషన్ కార్డ్" గా వ్యవహరిస్తారు. నిబంధనల్లోని "ఉర్దూ బిగ్ న్యూస్?పేపర్" స్థానంలో "ఉర్దూ డైలీ న్యూస్?పేపర్" అనే పదాన్ని చేరుస్తూ మార్పు చేశారు.

# గోడౌన్లో భారీ అగ్ని ప్రమాదం

- ముగ్గురు సజీవ దహనం

**టీ మీడియా, జనవరి 26, కోల్?కతా:**



ఒక గోడౌన్?లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అందులో పని చేసే ముగ్గురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరికొందరు కనిపించడం లేదు. దీంతో వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. పశ్చిమ బెంగాల్? రాజధాని కోల్?కతాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆనందపూర్?లోని నజీరాబాద్? ప్రాంతంలో డ్రై ఫుడ్స్? గిడ్డంగిలో భారీ స్థాయిలో మంటలు చెలరేగాయి.కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే ఫైర్? సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఇరుకైన వీధిలో ఆ గోడౌన్? ఉండటంతో లోపలకు వెళ్లలేకపోయారు. 15 అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఉదయం 11 గంటలకు పాక్షికంగా మంటలను అదుపు చేశారు. మరోవైపు ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు, కూల్? డ్రింక్స్? బాటిల్స్? ఈ గోడౌన్?లో నిల్వ చేయడంతో మంటలు ఎగిసిపడ్డాయి. పక్కనే ఉన్న మరో రెండు గిడ్డంగులకు వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఇప్పటి వరకు ముగ్గురు కార్మికులు మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో ఆరుగురు వ్యక్తుల ఆచూకీ తెలియడం లేదని చెప్పారు. దీంతో వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.

## కుంట పునర్జీవ పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన

**టీ మీడియా, జనవరి 26 ,పెబ్బేరు:**



పెబ్బేరు మున్సిపాలిటీ 11 వ వార్డు లో గల నాగులకుంటలో అమృత్ స్కీం 2.0 ద్వారా రూ 3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన పునర్జీవ పనులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు పెబ్బేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న కారణంగా పట్టణంలోని మురికి నీరు ఈ కుంటలోకి చేరి గుంట పూర్తిగా కనిష్టమైపోయింది ఈ క్రమంలో గుంట నీటిని శుద్ధి చేసి గుంటకు పునర్జీవనం ఇవ్వడానికి అమృత్ స్కీం 2.0 ద్వారా పనులు చేపట్టిన ఎమ్మెల్యే తెలిపారు దీంతో కుంట పూర్తిగా స్వచ్ఛమైన నీటితో నిండటమే కాకుండా కొట్టడానికి శోభయామనంగా మారనిందని మినీ ట్యాంక్ బండ్ లాగా కారు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోధిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు రంజిత్ కుమార్ దయాకర్ రెడ్డి యుగేందర్ రెడ్డి సురేందర్ గౌడ్ పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్,నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని టీయూడబ్ల్యూజే--ఐజేయు కుత్బుల్లాపూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గొల్లపల్లి దయాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ప్రాధాన్యతపై సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు గుంటుపల్లి శేఖర్, మాజీ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్?తో పాటు యూనియన్ సభ్యులు పాల్గొని వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు.



## ప్రెస్ క్లబ్లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**టీ మీడియా జనవరి 26 పెబ్బేరు:**

సోమవారంపెబ్బేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిపారు క్లబ్ అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు బలిదానాల వల్ల మన భరతభూమి ఏర్పడిందని అందువల్లే మనం స్వేచ్ఛ స్వాతంత్ర్యం అనుభవిస్తున్నామని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ప్రతి వ్యక్తి బాధ్యత అని వివరించారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పలువురుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పపంచంలోనే గొప్ప రాజ్యాంగం

- తహసీల్దార్, ఎంపీడీఓ

**టీ మీడియా ,జనవరి 26, టేక్మాల్ ప్రతినిధి:**

మండల వ్యాప్తంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తులసిరామ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రియాజ్ దిన్, పోలీస్ స్టేషన్ లో అరవింద్ కుమార్ , మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాంప్రసాద్, టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుధాకర్, వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఏటీఎం గోపాల్, ప్రభుత్వ ఆసుపత్రి గవర్నర్ లో డాక్టర్ హర్షిత మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీలలో, పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తులసి రామ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సహోదర భావం తో జీవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, దేశానికి ప్రపంచం లోనే అగ్ర స్థాయికి తీసుకొని వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు ఉపాధ్యాయులు ప్రజలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టల్లో పేలిన ఐఈడీలు

- 10 మంది భద్రతా సిబ్బందికి గాయాలు

**టీ మీడియా, జనవరి 26, హైదరాబాద్ :**



ఛత్తీస్‌గఢ-తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలిన ఘటనలో 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లుగా భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో ఆ ప్రాంతంలో కూంబింగ్? చేపట్టారు. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో భద్రతా సిబ్బంది గాయపడ్డారు.క్షతగాత్రులు రాయ్?పూర్?కు తరలింపు : క్షతగాత్రులను ఆర్మీ హెలికాప్టర్?లో రాయ్?పూర్?నకు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్?జీ, మరొకరు కోబ్రా బెటాలియన్?కు చెందిన వారు ఉన్నట్లుగా సమాచారం. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు వివరించారు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హైఅలర్ట్? ప్రకటించి కూంబింగ్? ఆపరేషన్?ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్? నిర్వహించిన విషయం విదితమే.

# చప్పుడు కాకుండా వెళ్లి..

(మొదటిపేజీ తరువాయి...)

దేశ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో గతేడాది భారత సైన్యం మయన్మార్ భూభాగంలో ఓ రహస్య ఆపరేషన్? నిర్వహించింది. మన సైన్యం ఈ కోవర్ట్? ఆపరేషన్?ను మయన్మార్ భూభాగంలో ఉన్న మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకొని నిర్వహించింది. భారత్?-మయన్మార్? సరిహద్దు ప్రాంతంలో 2025 జులై 11 నుంచి 13 వరకు ఈ ఇండియన్ ఆర్మీ ఈ సీక్రెట్ ఆపరేషన్??ను నిర్వహించింది. ఈ ఆపరేషన్?లో 9 మంది మిలిటెంట్? నాయకులు మరణించారు. గతేడాది జులైలో యునైటెడ్? లిబరేషన్? ఫ్రంట్? ఆఫ్ అస్సాం (ఇండిపెండెంట్?) (ఉల్ఫా (ఐ)) విడుదల చేసిన ఒక ప్రకటనలో మయన్మార్?లోని సగైంగ్? ప్రాంతంలో జరిపిన డ్రోన్లు, క్షిపణి దాడుల్లో తమ సంస్థకు చెందిన అగ్ర నాయకులు మరణించినట్లు ప్రకటించింది. అప్పట్లో ఈ సంస్థ ఈ దాడి చేసింది భారత ఆర్మీనేనని ఆరోపించింది. కానీ దీనిపై ఆనాడు కేంద్రం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. నిజానికి ఇలాంటి ఒక సీక్రెట్ ఆపరేషన్ గురించి కేంద్రం ధ్రువీకరించడం చాలా అరుదుగా కనిపిస్తుంది. తాజాగా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్రం ప్రకటించిన శౌర్య చక్ర అవార్డుతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.21వ పారా స్పెషల్?ఫోర్స్?కు చెందిన లెఫ్టినెంట్? కల్నల్? ఘటాగె ఆదిత్య శ్రీకుమార్?కు కేంద్రం ప్రకటించిన 'శౌర్యచక్ర' అవార్డుతో ఈ స్పెషల్ ఆపరేషన్ గురించి బయటికి వచ్చింది. మయన్మార్?? భూభాగంలో అత్యంత కచ్చితత్వంతో ఈ సీక్రెట్ ఆపరేషన్? నిర్వహించి మిలిటెంట్? క్యాంప్?ను ధ్వంసం చేసినందుకు ఆదిత్య శ్రీకుమార్?ను కేంద్రం ఈ పురస్కారంతో సన్మానించింది. దేశ వ్యతిరేక ముఠాలకు చెందిన శిబిరాలను లక్ష్యంగా చేసుకొని ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు కేంద్రం తెలిపింది. పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు.

## విటాలిస్ ఇంటర్నేషనల్ స్కూల్లో గణతంత్ర వేడుకలు


**టీ మీడియా, జనవరి 26, మేడ్చల్:**




విటాలిస్ ఇంటర్నేషనల్ స్కూల్?లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల డైరెక్టర్ అశ్విన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్రపు స్వారీ చేస్తూ జాతీయ జెండాను ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా కనిపించింది.పాఠశాల డైరెక్టర్లు అశ్విన్ ప్రియాంక గారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యత భావనలను పెంపొందించడమే ఇటువంటి వేడుకల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, కర్తవ్యాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వారు విద్యార్థులకు సూచించారు.ప్రిన్సిపాల్ పరిమళ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశ భక్తిని మరింత బలపరిచే పర్వదినమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని ఆమె అన్నారు.ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు, విజయవంతంగా ముగిశాయని పాఠశాల యాజమాన్యం తెలియ చేసింది.

## ఎంపీడీఓ కృపాకర్కు ఉత్తమ పురస్కారం

**టి మీడియా,జనవరి 26,వెల్గటూర్/ఎండపల్లి:**



గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా,ఎండపల్లి ఎంపీడీఓ కృపాకర్ ఉత్తమ అధికారి పురస్కారాన్ని అందుకున్నారు.గతంలో వెల్గటూర్ మండలంలో మండల పంచాయతీ అధికారి ఎంపీవోగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం ఎండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సేవలందిస్తున్నారు.విధుల పట్ల ఆయన కనబరిచిన అంకితభావం,మండల అభివృద్ధిలో ఆయన పోషించిన క్రియాశీలక పాత్రను గుర్తించి ప్రభుత్వంఈఅవార్డుకు ఎంపిక చేసింది. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని కృపాకర్ అందుకున్నారు.

## తలక్రిందులుగా జెండా ఆవిష్కరణ

**టి మీడియా, జనవరి 26, మెదక్:**



జిల్లా నర్సాపూర్?లోని ఆర్టీవో కార్యాలయంలో జాతీయ జెండా అవమానానికి గురైన ఘటన కలకలం రేపింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆర్డీవో మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను తలక్రిందులుగా ఆవిష్కరించడం వివాదానికి దారితీసింది. జెండా ఆవిష్కరణ అనంతరం అక్కడ ఉన్న స్థానికులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సూచించారు. దీంతో అప్రమత్తమైన ఆర్డీవో వెంటనే జెండాను సరిచేసి రెండోసారి సక్రమంగా ఎగరవేశారు. అయితే అప్పటికే ఈ ఘటనపై విమర్శలు మొదలయ్యాయి.జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమంలో ఈ తరహా నిర్లక్ష్యం ఎలా జరిగిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలాంటి తప్పిదం జరగడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితోనే అభివృద్ధి సాధ్యం

- తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్

**టీమీడియా,జనవరి26,ఎండపల్లి:**



తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు, దేశగమనాన్ని నిర్దేశించే రాజ్యాంగ స్ఫూర్తినిప్రతిఒక్కరూ గుండెల్లో నింపుకుని ముందుకుసాగాలని తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ సూచించారు.77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానికతహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించిన అనంతరంతహసీల్దార్ప్ర సంగించారు. ఈ సందర్భంగా భారతరాజ్యాంగం పౌరులందరికీ కల్పించినస్వేచ్ఛ, సమానత్వాలను కాపాడుకోవాల్సిన బాధ్యతమనందరిపై ఉందన్నారు. ప్రతిఒక్కరూతమ వంతుబాధ్య తగాదేశా భివృద్ధిలోభాగ స్వాములుకావాలనికోరారు వేడుకల్లోఎంపీడీఓకృపాకర్, రెవెన్యూఇన్?స్పెక్టర్అన్వేష్, పోలీస్అధికారులు, ప్రజాప్రతినిధులు మద్దుల గోపాల్ రెడ్డి,గూడారాంరెడ్డి, పాత్రికేయులు,స్థానికప్రజలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డేలో ఆకట్టుకున్న 30 శకటాలు

- 17 రాష్ట్రాలు, కేంద్రపాలితలకు చెందినవి

**టీ మీడియా, జనవరి 26,ఢిల్లీ :**
భారత 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్? దిల్లీలోని కర్తవ్య పథ్?లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలు ప్రదర్శించిన 30 శకటాలు అలరించాయి. వీటిలో 4 శకటాలు వందేమాతరం థీమ్?తో, మరో 7 శకటాలు ఆత్మనిర్భర్ భారత్ థీమ్?తో ఆకట్టుకున్నాయి. మిగతా శకటాలను రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, కళలను అద్దంపట్టేలా, ప్రభుత్వ పథకాల విజయాన్ని చాటిచెప్పేలా కళాత్మకంగా రూపొందించారు. మొత్తం 30 శకటాల్లో 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలవి కాగా, 13 కేంద్ర మంత్రిత్వ శాఖలవి. అన్ని శకటాలు, వాటి థీమ్??లతో ముడిపడిన సమాచారాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం.

**పుదుచ్చేరి**
కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరికి చెందిన శకటం అక్కడి సంస్కృతి, సంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని అద్దంపట్టింది. యునెస్కో గుర్తింపు పొందిన ఆరో విల్? టౌన్?షిప్ నమూనాను ఇందులో హైలైట్ చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా మానవ ఐక్యతను ప్రదర్శించే ప్రతీకగా ఆరో విల్?ను చూపించారు. 1968 ఫిబ్రవరి 28న శ్రీ అరబిందో ఆధ్యాత్మిక సహకారి అయిన మిర్రా అల్ఫాస్సా ఈ టౌన్?షిప్?ను స్థాపించారు. పుదుచ్చేరికి ఖ్యాతిని తెచ్చిన ఎర్రమట్టి కళ, కుండలు, శిల్పాలను శకటంలో చూపించారు.

**తమిళనాడు**
అభివృద్ధి మంత్రం : స్వయం సమృద్ధ భారత్ – ఈవీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ అనే థీమ్?తో తమిళనాడు రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ హబ్?గా రాష్ట్రం మారుతున్న తీరును ఇందులో చూపించారు. ఎలక్ట్రిక్ వాహన విభాగంలోని అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకొని అభివృద్ధి సాధిస్తున్న తీరును అద్దంపట్టేలా శకటాన్ని రూపొందించారు.




**కేరళ**
వాటర్ మెట్రో – 100 శాతం డిజిటల్ : ఆత్మనిర్భర్ కేరళ ఫర్ ఆత్మనిర్భర్ భారత్ థీమ్?తో కేరళ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. కొచ్చి పరిధిలోని అన్ని ద్వీపాలను వాటర్ మెట్రో వ్యవస్థకు చెందిన బోట్ల ద్వారా అనుసంధానించిన తీరును ఇందులో చూపించారు. వాటర్ మెట్రో వ్యవస్థ?ను నూటికి నూరుశాతం డిజిటలైజ్ చేసిన అంశాన్ని శకటంలో హైలైట్ చేశారు. డిజిటల్ టికెటింగ్, ప్రయాణికులకు స్మార్ట్ కార్డుల జారీ, మొబైల్ యాప్ వినియోగం, ఆటోమేటెడ్?గా టికెట్ ఛార్జీల వసూలు వంటివన్నీ శకటంలో కనిపించాయి.

**మహారాష్ట్ర**
గణేశోత్సవ్ : ఆత్మనిర్భరతకు ప్రతీక అనే థీమ్?తో శకటాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించింది. గణేశోత్సవ్?లో ఢంకా బజాయిస్తున్న మహిళ ప్రతిమను ఇందులో హైలైట్ చేశారు. గణేశుడి శోభాయాత్ర వేళ వ్యక్తమయ్యే భక్తిభావాన్ని చాటేలా కళాకారులు ఈ శకటంలో ప్రదర్శన ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

- మాజీ ఎంపీ సంతోష్‌రావుకు నోటీసులు

**టీ మీడియా, జనవరి 26,హైదరాబాద్ :**
ఫోన్? ట్యాపింగ్? కేసు ఇప్పటికే తెలంగాణలో సంచలనం రేపుతోంది. ఈ నేపథ్యంలో సిట్? తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్?రావుకు నోటీసులు జారీ చేసింది. రేపు మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరు కావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి సీఆర్పీసీ 160వ సెక్షన్ కింద నోటీసు ఇచ్చారు. ఇప్పటికే సిట్? అధికారులు బీఆర్?ఎస్? సీనియర్? నేతలు హరీశ్?రావు, కేటీఆర్?లను విచారణ చేసిన సంగతి తెలిసిందే. బీఆర్?ఎస్? మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్య, కేంద్రమంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలను సిట్ విచారణ చేసింది.



**అన్నింటికి సమాధానం ఇస్తా**
సిట్? ఇచ్చిన నోటీసులపై బీఆర్?ఎస్? నేత సంతోష్? రావు స్పందించారు. చట్టాన్ని గౌరవిస్తానని, రేపటి విచారణకు హాజరవుతానని తెలిపారు. పోలీసులు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు. రెండేళ్లుగా విచారణ కొనసాగుతూనే ఉంది : బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో ఎస్?ఐబీ కేంద్రంగా ఫోన్? అక్రమ ట్యాపింగ్? జరిగిందంటూ 2024 మార్చిలో పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో కేసు నమోదైంది. దాని ఆధారంగా ప్రస్తుతం హైదరాబాద్? పోలీస్? కమిషనర్? సజ్జనార్? నేతృత్వంలోని సిట్? (ప్రత్యేక దర్యాప్తు బృందం) దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే మూడు రోజుల క్రితం మాజీ మంత్రి కేటీఆర్?ను విచారణకు పిలిచారు. అంతకు ముందు బీఆర్?ఎస్ డిప్యూటీ ఫ్లోర్? లీడర్? హరీశ్? రావును విచారణ చేశారు.

## ప్రెస్ క్లబ్‌లో గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన గౌరి ప్రభాకర్

**టీ మీడియా,జనవరి 26,ఎండపల్లి:**
మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో 77వగణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంతవైభవంగా నిర్వహించారు. డీజేఫ్ యూనియన్ ఎండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరిప్రభాకర్, జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరి ప్రభాకర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగం కల్పించిన ఫలాలను అందరికీ అందించాల్సిన బాధ్యతమనందరిపైఉందన్నారు.. సమాజంలో జర్నలిస్టుల పాత్రకీలకమని, నిజాన్నినిర్భయంగా చాటుతూవ్యవస్థల బలోపేతానికి మీడియా ప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,స్థానిక ఎంఆర్ఓ ఎడ్ల అనిల్ కుమార్,ఎంపీడీఓ కృపాకర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, ప్రెస్ క్లబ్ కార్యవర్గసభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బండి శ్రీధర్, సభ్యులు మనోజ్, సురేష్, సాగర్,వైద్య సతీష్, రావికంటి గట్టు,వొజ్జెల శ్రీనివాస్,అశోక్,కంటెప్రశాంత్, కార్యాలయల సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎండిఓ

**టి మీడియా,జనవరి 26,ఎండపల్లి:**
మండల కేంద్రంలో ని ఎంపీడీఓ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంతవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దార్ అనిల్ కుమార్,ఆర్ఐ అన్వేష్, కార్యాలయసిబ్బంది,జూనియర్ అసిస్టెంట్రాకేష్గు మ్మడిశ్రీనివాస్, గుమ్మడి రాజశేఖర్, కుమార్, శ్రీనివాస్, లచ్చన్న పాత్రికేయులు పాల్గొన్నారు.





## సర్కిల్ ఆఫీస్‌లో గణతంత్ర వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, మేడ్చల్:**
77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దుండిగల్ సర్కిల్ ఆఫీస్ నందు డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ జాతీయ జెండాను ఎగరవేసినారు. ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ ఎమ్మార్వో ఎన్ రాజేశ్వర్ రెడ్డి, ఏఎంసి బి లక్ష్మణ్, ఏసీబీ శ్రీనివాసు, డి ఈ బాలమురళి, ఏఈ సురేంద్రనాయక్, అశోక్ కుమార్, ఆఫీసర్స్ మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## త్రాగు నీటి ఫిల్టర్‌ని బాగు చేయించిన శంకరప్ప

**టీ మీడియా, జనవరి 26,మేడ్చల్:**
జగంపేట గ్రామ ప్రజలకు నిత్యం త్రాగునీటి అవసరాలు తీరుస్తున్న ఫిల్టర్ పాడవడంతో విషయం తెలుసుకున్న, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిద్దునూరి ఆశాదేవి శంకరప్ప గారు వెంటనే రూ.15,000/- వ్యయం తో మరమ్మత్తులు చేయించి త్రాగునీటి అవసరాలను పునరుద్ధరించారు. ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉందని, ఇక ముందు కూడా ప్రజలతోనే ఉంటామని అన్నారు.






## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన నర్సారెడ్డి తేజ రెడ్డి

**టీ మీడియా, జనవరి 26,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డి తేజ రెడ్డి77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, సీనియర్ నాయకులు బి వెంకట్ రెడ్డి,విజయ్ గౌడ్, జిల్లా ఫిషర్మెన్ అధ్యక్షులు పొచి మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ ఛైర్మన్ చింతకింద సురేష్, సీనియర్ నాయకులు చెవిటి శ్రీనివాస్ చింతకింద రమేష్, సల్మాన్ రాజ్, కందుల బాబు, దుర్గాప్రసాద్, కృష్ణ, లక్ష్మణ్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## జాతరకు భారీ బందోబస్తు

- ఏసిపి మడత రమేష్

**టి మీడియా,జనవరి 26,గోదావరిఖని:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో గోదావరి ఒడ్డున నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరను భారీ బందోబస్తు మధ్య ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. సోమవారం గోదావరిఖనిలో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను 1-టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, 2-టౌన్ సీఐ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు లతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కన్ సింగ్, సిపి సూచనల మేరకు, సింగరేణి జిఎం లలిత్ కుమార్ సహకారంతో జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామని, పార్కింగ్ స్థలంలోనే వాహనాలు నిలిపేందుకు ఏర్పాట్లు చేశామని, భక్తులకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల దర్శనానికి వెళ్లేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేశామని ఏసిపి తెలిపారు.



## బోరు మోటర్ల ప్రారంభం

**టీ మీడియా, జనవరి 26,మేడ్చల్:**
గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని రెండు స్మశాన వాటికల్లో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బోరు మోటర్లను ట్రస్ట్ ఛైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. సామాజిక అవసరాలను గుర్తించి ముందుకు వచ్చే కార్యక్రమాలకు సిజిఆర్ ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గుమ్మడిదల పరిధిలో అవసరమైన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్

**టి మీడియా,జనవరి 26,ఎండపల్లి**
మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా గ్రామానికి మొట్టమొదటి మహిళా గ్రామ సర్పంచ్ మారం జెలందర్ సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ చరిత్రలో తొలిసారిగా ఒక మహిళా సర్పంచ్ పతాకావిష్కరణ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్,స్థానిక జర్నలిస్ట్, గౌరి ప్రభాకర్,వార్డు సభ్యులు గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగిగా మోర సాయికుమార్

**టి మీడియా,జనవరి 26,ధర్మారం:**
పెద్దపల్లి జిల్లాలో ఉత్తమ సేవలందించిన విద్యుత్శాఖ ఉద్యోగిగామోర సాయికుమార్జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. టీజీఎన్ పిడిసిఎల్ ఖిలవనపర్తి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ ఈ కొలిపాక మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలోఆన్-మాండ్ విభాగంలో పనిచేస్తున్న సాయికుమార్, తన విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గాను ఈ గుర్తింపు లభించింది. పెద్దపల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్కిల్ ఎస్ ఈ వడ్లకొండ గంగాధర్, డి ఈ చిన్మోజీ రాజబ్రహ్మాచారి, డి ఈ టిఎస్. బాలయ్య చేతుల మీదుగా సాయికుమార్ ఈ ప్రశంసా పత్రాన్నిఅందుకున్నారు.



## వి బి గ్రామ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**టీ మీడియా ,జనవరి 26, పెబ్బేరు :**
సోమవారంపెబ్బేరు మండలంఅయ్యావారిపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విక్షిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్?గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ దగ్గర జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బూత్ అధ్యక్షుడు నరేష్ పెబ్బేరు మండలం ఒ బి సి మోర్చా అధ్యక్షులు యం వినోద్ సాగర్ గ్రామ సిబ్బంది వి బి, జి ఆర్ ఎ యం జి అనంద్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ కౌన్సిలర్

**టీ మీడియా, జనవరి 26, మేడ్చల్:**
దుండిగల్ సర్కిల్ చర్చి గాగిలాపూర్ లోని సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ జోస్పిన్ సుధాకర్ రెడ్డి పాల్గొని మూడు రంగుల జెండాని ఎగురవేసి గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్ధి వినాయక కమిటీ అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, బీరప్ప మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రాజు, ఎ వి రమణ, మాధవాచారి, జయ సారధి బాబు, మూర్తి, రవి, శ్రీనివాస్, ఆంజనేయులు, విగ్నేష్, రవీంద్ర చారి, సాయి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జండా ఆవిష్కరించిన సర్పంచ్, హెచ్ఎం

**టి మీడియా,జనవరి 26, ముదిగొండ**
మండల కేంద్రంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ నందు పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ కందుల బాలచందర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కందుల బాలచందర్ మువ్వెన్నెల జండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...రాజ్యాంగ స్ఫూర్తిని, దేశ గౌరవాన్ని కాపాడాలని ప్రసంగించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపురం నందు స్కూల్ హెచ్ విజయ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జండాను హెచ్ఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఉప సర్పంచ్ రాయల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ...భారతదేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లలకు కూడా రాజ్యాంగ మూలాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. స్కూల్‌లో గత రెండు రోజులుగా ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.స్రవంతి, వార్డు మెంబర్లు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ ఉద్యోగిగా పోతగాని రమణ కుమార్

**టీ మీడియా, జనవరి 26, ఖమ్మం :**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ లిమిటెడ్ హైదరాబాద్ అవార్డు ప్రధానం శ్రీ తెలంగాణ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి మరియు డెయిరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఐఏఎస్ చేతుల మీదగా పోతగాని రమణ కుమార్ కంప్యూటర్ ఆపరేటర్ సోమవారం అందుకున్నారు. ఖమ్మం జిల్లా నుండి హైదరాబాద్ మెగా డెయిరీలో అవార్డు అందజేశారు.